www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 12 అక్టోబర్ 2023

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ జట్టుకు అరవింద్ ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని శ్రీమదనపల్లి జూనియర్ కళాశాల విద్యార్థి సి.అరవింద్ ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల కరస్పాండెంట్ సిద్ధల మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఎనుములవారిపల్లికి చెందిన అరవింద్ తమ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్నాడన్నారు. సదరు విద్యార్థి విద్యతోపాటు ఫుట్‌బాల్ క్రీడలో అద్భుతంగా రాణించేవాడన్నారు. జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక కావడం తమ కళాశాలకే కాకుండా, మదనపల్లి పట్టణానికి, జిల్లాకే గర్వకారణమన్నారు. తమ కళాశాల విద్యార్థులకు విద్యతోపాటు వారికి అభిరుచి కలిగిన క్రీడల్లో ప్రోత్సహిస్తున్నామన్నారు. అరవింద్ జాతీయ స్థాయిలో అత్యద్భుత ప్రతిభను కనబరిచి భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంచాలని ఆకాంక్షించారు.

ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

- జిల్లా స్పెషల్ ఆఫీసర్ అహ్మద్‌బాబు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వ్యాధిగ్రస్తులకు మెరుగైన ఆరోగ్యం దించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహిస్తోందని జిల్లా స్పెషల్ ఆఫీసర్ అహ్మద్ బాబు తెలిపారు. బుధవారం పట్టణంలోని రామాలయం వీధిలోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్, మండలంలోని పోతపోలు గ్రామంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు శిబిరాలను కలెక్టర్ గిరీషతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య సురక్ష క్యాంప్ శిబిరంలో ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్, టోకెన్ జనరేషన్, బిపి, మధుమేహం, రక్త పరీక్షల విభాగం, ఆర్థోపెడిక్, ఆప్థాలజీ, జనరల్ చికిత్స చికిత్స విభాగాలు, డాక్టర్స్ వెయిటింగ్ రూమ్, మందుల స్టాక్ రూమ్, పౌష్టిక ఆహార శిబిరం తదితరాలను విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరానికి వచ్చిన ప్రజలతో, డాక్టర్లతో ముఖాముఖి మాట్లాడారు. ఆరోగ్య శిబిరం క్యాంపు నిర్వహిస్తున్న తేదీ, ఎక్కడ ఏర్పాటు చేశారు, టోకెన్ జనరేట్ చేసారా, మీకు ఎప్పుడు అందించారు, ఆరోగ్య మిత్ర, ఎఎన్‌ఎంలు ఇంటికి వచ్చారా, పరీక్షలు చేశారా, ప్రస్తుతం శిబిరానికి ఏ ఆరోగ్య సమస్యతో వచ్చారు, ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహణ ఎలా ఉంది తదితర వివరాలను ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడిక్, కంటి మరియు జనరల్ స్పెషలిస్ట్ డాక్టర్ల రూము వద్దకు వెళ్లి ఆరోగ్య సమస్యతో వచ్చిన వారికి ఎలాంటి సలహాలు సూచనలు ఇస్తున్నారు, శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేస్తున్నారా, మదనపల్లి ఏరియాలో ఎన్ని పిహెచ్సీ, యూ హెచ్ సిలు ఉన్నాయి, ఏరియా హాస్పిటల్ లో ఎంత మంది ఏ ఏ విభాగాల డాక్టర్లు ఉన్నారు, ఆరోగ్యశ్రీ కింద శాస్త్ర చికిత్సలు చేయించుకొని వచ్చిన వారిని ఆరోగ్య ఆసరా క్రింద ఫాలోఅప్ ట్రీట్మెంట్ చేస్తున్నారా తదితర అంశాలపై డిఎంహెచ్‌ఒ, వైద్యులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ప్రత్యేక అధికారి అహ్మద్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ పెడుతోంది. ఆరోగ్యశ్రీని ఎంతో బలవపేతం చేసింది. ఆరోగ్యశ్రీ కింద లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ప్రభుత్వ, రిఫరల్ ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు జరిగిన అనంతరం ఆరోగ్య మిత్ర, ఎఎన్‌ఎం, ఆశ, పిహెచ్సి డాక్టరు అందరూ సమన్వయంతో సదరు పేషెంట్‌కు పాలోఅప్ ట్రీట్మెంట్‌ను తప్పనిసరిగా అందజేయాలన్నారు. పాలోఅప్ చికిత్సకు కూడా ఆరోగ్యశ్రీలో ప్యాకేజెస్ ఉన్నాయని, ఇందుకు తగిన మార్గదర్శకాలు ఉన్నాయని ఈ విషయాలపై ఆరోగ్య మిత్ర ఎఎన్‌ఎం వాలంటీర్లు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తోందని, వీటిని మొక్కుబడి క్యాంపు లాగా భావించరాదని చెప్పారు. భవిష్యత్తులో ప్రజల హెల్త్ ఇండికేటర్స్ మెరుగుపడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ఆరోగ్య వివరాలను సేకరించడం జరిగిందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు శిబిరంలో వారికి అవసరమైన పరీక్షలు చేయడంతో పాటు వారికి మందులు, కళ్లద్దాలు ఇచ్చే బృహత్తర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజలందరు ఆరోగ్య సురక్ష క్యాంపు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మనుజా, మురళి ఆర్‌డిఒ మురళి, డిఎంహెచ్‌ఒ డాక్టర్ కె.కొండయ్య, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ లక్ష్మి, మదనపల్లి స్పెషల్ ఆఫీసర్ ధనలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తహశీల్దారు మహబూబ్ చాంద్, ఎంపిడిఒ విజయభాస్కర్, డాక్టర్లు, ఆరోగ్య మిత్రలు, ఎఎన్‌ఎంలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా స్పెషల్ ఆఫీసర్ అహ్మద్‌బాబు, కలెక్టర్ గిరీష

యానిమేటర్ల దీక్షలు ఉద్రిక్తం

- కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు విఒఎల యత్నం
- అడ్డుకున్న పోలీసులు
- జాతీయ రహదారిపై భారీ మానవహారం
- డిఆర్‌ఒకు వినతిపత్రం సమర్పణ

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ప్రభుత్వం యానిమేటర్లకు మూడేళ్ల వరకే ఉద్యోగం ఉండేలా విడుదల చేసిన కాలపరిమితి సర్క్యులర్ 64ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన 36 గంటల దీక్షలు బుధవారం ముగింపు సందర్భంగా ఉద్రిక్తంగా మారాయి. యానిమేటర్ల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రాణెమ్మ జి.రెడ్డెప్ప ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట జాతీయ రహదారిపై భారీ మానవహారం నిర్వహించారు. అనంతరం యానిమేటర్లు కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కలెక్టరేట్‌లోకి రాకుండా యానిమేటర్లను పోటీసులు అడ్డుకున్నారు. యానిమేటర్లకు, పోలీసులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమన న్యాయమైన సమస్యలను అధికారులకు తెలియజేందుకు వెళుతున్నామని చెప్పడంతో ఒకింత తగ్గిన పోలీసులు కలెక్టరేట్‌లోకి యానిమేట్లరు వెళ్లేందుకు అనుమతించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులతో కలిసి యానిమేటర్ల సంఘం నాయకులు రాణెమ్మ, రెడ్డెప్ప, సుబ్రహ్మణ్యం, పవన్, రమణారెడ్డి మాట్లాడుతూ తమ సమస్యల పట్ల ప్రభుత్వం చొరవ చూపాలని, లేకపోతే దశల వారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కేంద్రం రూ.8 వేలిస్తే సంఘాల సభ్యుల వడ్డీ నుండి రూ.2 వేలు తీసుకున్న విఒఎలకు రాష్ట్ర ప్రభుత్వమే రూ.10 వేలిస్తున్నట్లు చెప్పడం సరికాదని పేర్కొన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని అక్రమంగా తొలగించిన విఒఎలను విధుల్లోకి తీసుకోవాలని రూ.పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని యఫ్ ఆర్ పాలసీ అమలు చేసి 5జి మొబైల్ ఇవ్వాలని కోరారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌ల ఐడీలతో విఒఎలను పనిచేయమని ఆ పని వారిఖాతాలో వేసి విఒఎల పని శూన్యమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాల్సిన ప్రభుత్వాలే 45 సంవత్సరాల వయోపరిమితి, చదువు వయస్సు జెండర్ అనే తేడాలు సృష్టించి యానిమేటర్లను ఇంటికి పంపించే విధంగా భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు. పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారత గురించి గొప్పగా చెప్పుకునే ప్రభుత్వం ఉద్యోగుల పట్ల భద్రత గౌరవం ఇవ్వక పోవడం దారుణమన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిఆర్‌ఒ సత్యనారాయణకు నాయకులు అందజేశారు. జిల్లాలో గ్రూపులు తక్కువ ఉన్నాయనే నెపంతో విధుల నుండి తప్పించడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో వెలుగు అధికారులకు యానిమేటర్లకు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యానిమేటర్లు పవన్, రెడ్డెప్పరెడ్డి, రమణారెడ్డి, ప్రశాంతి, రామంజులమ్మ, కన్యాకుమారి, చెన్నమ్మ, ప్రసన్న, పెద్దఎత్తున యానిమేటర్లు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లోకి యానిమేటర్లు వెళ్లకుండా అడ్డుకుంటున్న పోలీసులు

దీక్షల్లో నిరసన వ్యక్తం చేస్తున్న యానిమేటర్లు, సిఐటియు నాయకులు

ఎస్‌సి వర్గీకరణ సాధించడమే లక్ష్యం : ఎంఆర్‌పిఎస్

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి-పీలేరు

ఎస్‌సి వర్గీకరణ సాధించడమే లక్ష్యమని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర అన్నారు. మందకృష్ణ చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్రలు చేపడుదామని తెలిపారు. బుధవారం పీలేరులో జిల్లా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి కెఎన్.రాజుతో కలిసి రవీంద్ర మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ నాయకత్వంలో 29 ఏళ్లుగా అలుపెరగని పోరాటాలు చేస్తున్నామని, మాదిగ, దాని ఉప కులాలకు న్యాయం జరగాలంటే ఎబిసిడి వర్గీకరణ అత్యంత కీలకమని, అది సాధించే దిశలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీతో తాడోపేడో తేల్చుకోవడానికి చివరి యుద్ధంగా మహా జననేత మందకృష్ణ మాదిగ అలంపూర్ నుండి హైదరాబాదుకు నిర్వహిస్తున్న మహా పాదయాత్రకు సంఘీభావంగా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి శ్రేణులు అనుబంధ సంఘాల నాయకత్వాన్ని కూడగట్టుకుని ప్రతి గ్రామానికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి మాదిగ యువతను చైతన్య పరిచి బలమైన నిర్మాణం చేపడుతూ చలో హైదరాబాద్‌కు సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. అనంతరం మందకృష్ణ నిర్వహిస్తున్న మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంపిఎస్ నాయకులు వంగళ్ల శ్రీనివాసులు, గండికోట వెంకటేష్, అమరాల వెంకటరమణ, ముల్లంగి రెడ్డప్ప, చరణ్ కుమార్, వెంకటరమణ, గండికోట హుస్సేనయ్య, నాగేశ్వరరావు, బేతపూరి సురేష్, వెంకటరమణ, నాగరాజ, శ్రీరాములు, కొండయ్య నిర్మల, రెడ్డమ్మ కనకమ్మ, మంగమ్మ, యువ నాయకులు రాజేష్, ప్రణీత్, మోహన, దామోదర, దయాకర, రమేష్ పాల్గొన్నారు.

ఎపికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ కన్వీనర్ పూల భాస్కర్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి అయిన వెంటనే తొలి సంతకం ప్రత్యేక హోదా ఫైల్‌పైనే పెడతారని చెప్పారు. బిజెపిని నిలదీసి ప్రత్యేక హోదా సాధించలేని ముఖ్యమంత్రి రాష్ట్రానికి ఇప్పటి వరకు కూడా రాజధాని చూపించలేదని తెలిపారు. బిజెపి కనుసనల్లో అధికార వైసిపి, తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉన్నాయని చెప్పారు. 9 సంవత్సరాలు బిజెపి అధికారంలో ఉండి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేక పోయిందని విమర్శించారు. బిజెపికి ఊడిగం చేస్తున్న ఈ మూడు పార్టీలు కూడా రాష్ట్రం నుంచి వెళ్లి వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తాం రాహుల్ గాంధీ తొలి సంతకమే పెడతానని ఒక సమావేశంలో చెప్పారన్నారని గుర్తు చేశారు. వైసిపి వలన కక్ష సాధింపు తప్ప రాష్ట్రం అభివృద్ధి శూన్యమని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిసిసి జనగణనకు ఏకగ్రీవ తీర్మానం చెప్పడం కాంగ్రెస్ పార్టీ సభ్యులందరూ కూడా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపల్లి సన్నీ, గోల్డ్ అల్లా బకష్, డిసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, డెలిగేట్ మహమ్మద్ గౌస్, పట్టణ అధ్యక్షుడు శర్వాణి ఫారుక్, దర్బార్ బాష, యహియాబాష, మాజీ డిసిసి కార్యదర్శి ఖదీర్, మన్సూర్ విక్టోరిస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పూల భాస్కర్

దాతలను సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది

ఘనంగా మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాల 39వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, విఆర్ఎస్ గ్రాండ్స్ సుధాకర్ రెడ్డి, గ్రామ జ్యోతి సుభద్ర, సందీప్ ట్రావెల్స్ యజమాని కులదీప్, జివిఎస్ రాంబాబు, మణప్పురం గోల్డ్ బ్రాంచ్ మేనేజర్ కేశవ, హెచ్‌సి రాంమూర్తి హాజరైయ్యారు. కళాశాల అభివృద్ధికి సహకరించిన దాతలను దుశ్శాలువ, పచ్చని మొక్కతో సన్మానించారు. కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలకు, క్రీడల్లో విజేతలకు అతిథులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెడల్స్, ప్రోత్సాహక నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు అన్నివిధాలుగా ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని తెలిపారు. కళాశాలలో మౌళిక సదుపాయాలు కల్పనకు, విద్యార్థినులను ప్రోత్సహిం చడానికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సందీప్ ట్రావెల్స్ యజమాని కులదీప్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని భవిష్యత్తు మలుపునకు విద్య ఎంతగానో దోహదపడుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మొదట చదువుకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు,పెద్దలను గౌరవించడం అలవర్చు కొంటే అండదండలు ఉంటాయాన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను,ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

1.60 లక్షల లీటర్ల పాలు పెంచేందుకు చర్యలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లిలోని అమూల్ డైరీ సామర్థ్యం 1.60 లక్షల లీటర్లకు పెంచేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్‌బాబు తెలిపారు. బుధవారం కలెక్టర్ గిరీషతో కలిసి మదనపల్లిలోని అమూల్ పాల డైరీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూనిట్‌లోని కూలింగ్ యంత్రాలను, ప్యాకింగ్, బిఎంసిలు ఏర్పాటు చేయు స్థలాలను ఆయన పరిశీలించారు. వివిధ అంశాలలో యూనిట్ మేనేజర్లను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మదనపల్లిలోని అమూల్ డైరీ సామర్థ్యం రోజుకు 90 వేల లీటర్లుగా ఉందని దీన్ని త్వరలో 1.60 లీటర్లుగా పెంచేందుకు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. రాబోయే రోజులలో అన్నమయ్య, చిత్తూరు జిల్లాలలో అన్ని గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అన్నమయ్యలో రెండు, చిత్తూరులో ఆరు బిఎంసియులు త్వరలో మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. చిత్తూరు డైరీలో వర్క్ స్టార్ట్ అయింది. అమూల్‌తో టైప్ అయిన తర్వాత రైతులకు పాలకు మంచి ధర వస్తోంది. వారి ఆదాయం కూడా పెరిగింది. అమూల్ ద్వారా లీటరుకు ఆవుపాలకు రూ.50, వెన్నశాతం 13 ఉంటే గేదె పాలకు దాదాపు రూ.105 చెల్లిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ మురళి, తహశీల్దార్ మహబూబ్ చాంద్, అమూల్ డైరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్లాత్ బ్యాగులను పంపిణీ చేస్తున్న విద్యార్థులు

పర్యావరణాన్ని కాపాడండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకండి, పర్యావరణాన్ని కాపాడండి అనే అంశంపై ర్యాలీ నిర్వహించారు. కళాశాలకు దగ్గరలో ఒంటిమిట్టపల్లెలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్లాస్టిక్ వాడకండి పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదాలు చేస్తూ వాళ్లకి క్లాత్ బ్యాగ్స్ పింపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైందని తద్వారా వాతావరణం కలుషితం అవుతుందని ఎంతో ప్రాణ నష్టం వాటిల్లుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు ప్రోగ్రాం ఆఫీసర్ వై.అరుణ్ కుమార్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతులపై దృష్టి సారిద్దాం

- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుల్లం రాజు, గిరిధర్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఉద్యోగోన్నతులపై దృష్టి సారిద్దామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుల్లం రాజు, గిరిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో త్రైమాసిక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుంజూ సంఘ నిర్వహణకు గాను సభ్యులు సంఘ నిధి ఏర్పాట కు నెలసరి చందాకు సహకరించాలని కోరారు. మినిస్టీరియల్ కేడేర్‌లో ఉద్యోగోన్నతులపై దృష్టి సారించాలని సూచించారు. కార్యాలయ పర్యవేక్షణ అధికారి పోస్టును గజిటెడ్ హోదాకు అందరూ కృషి చేద్దామన్నారు. బదిలీపై వెళ్లిన వారి స్థానంలో కొత్త వారిని ఎంపిక చేసుకోవాలని తెలిపారు. క్రమబద్ధీకరణలో వచ్చిన సిబ్బదికి శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. రెండు నెలల క్రితం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న అర్జున్ కారు ప్రమాదంలో చనిపోయారని ఆయన మృతికి సభ్యులు సంతాపం తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అందరూ కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి సుజిత్, సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పుల్లం రాజు

విద్యార్థుల సంక్షేమమే ధ్యేయం : సిఎఒ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థుల సంక్షేమమే నలంద విద్యా సంస్థల ధ్యేయమని సిఎఒ విజయ్ చందు తెలిపారు. మూడు నెలలుగా ప్రభుత్వ పాఠశాలలకు ధీటుగా నలంద పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందజేస్తున్నారు. కేవలం రూ.30లకే రోజుకొక మెనూతో నాణ్యమైన పౌష్టికాహారం అంద జేసు _న్నారు. బుధవారం పాఠశాల సిఎఒ విజయ చందు పాఠశాలలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం టిఫిన్ క్యారేజీ తీసుకొని పాఠశాలకు రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, తెచ్చుకున్న భోజనం ఉదయం వండినది కాబట్టి భోజన సమయానికి చల్లబడి, రుచి కోల్పోయి విద్యార్థులు సరిగా ఆహారం తీసుకోలేకపోతున్నారని తెలిపారు. పిల్లలకు పౌష్టికాహారం అందినప్పుడే మెదడు చురుగ్గా పనిచేసి విద్యారంగంలో రాణించగలుగుతారని, వారికి నాణ్యమైన విద్య అందాలంటే పౌష్టికాహారం ఆవశ్యమని భావించిన విద్యా సంస్థల అధినేత జి.ఎన్.నాయుడు విద్యార్థుల సంక్షేమం కోసం అతి తక్కువ ధరతో నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో పాఠశాలలో మధ్యా హ్న భోజన సదుపాయాన్ని కల్పించారని అన్నారు. గత మూడు నెలలుగా తాజా కూరగాయలతో, రోజుకొక మెనూతో, నాలుగు రోజులు గుడ్డు అంది స్తూ ప్రతిభావంతులైన వంట మాస్టర్లచే రుచిక రమైన ఆహారం అందజేయడం జరుగుతోం దన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు విద్యతో పాటు సంపూర్ణ ఆరోగ్యం అందిం చేందుకు తోడ్పడాలని కోరారు. ఈ మహా యజ్ఞం నిరంతరం కొనసాగుతుందని, డాక్టర్ జి.ఎన్.నాయుడు ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు.

రాష్ట్రంలో అరాచక పాలన : టిడిపి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, దుర్మార్గులు పాలకులు అయితే సన్మార్గులు జైలుకు వెళ్లాల్సి దుస్థితి వస్తుందని ఫ్రెంచ్ తత్వవేత్త ఫిడేల్ కాస్ట్రో చెప్పిన విధంగా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరస్థులు పాలన సాగిస్తూ సన్మార్గులైన టిడిపి వారిని జైలు పాలు చేస్తున్నారని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం మదనపల్లె సబ్ జైలు వద్ద టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు, పోతబోలు పంచాయతీ మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్ 35 రోజుల పాటు సబ్ జైలులో వుండి విడుదలైన సందర్భంగా టిడిపి, జనసేన పార్టీల నాయకులు సురేంద్ర యాదవ్ రాందాస్ చౌదరి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటేష్ ఆధ్వర్యంలో పఠాన్ ఖాదర్ ఖాన్ సబ్ జైలు నుంచి విడుదలైన సందర్భంగా దుశ్శాలువతో సన్మానించి, పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. వెంకటేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేరాలు చేసిన వైసిపి వారు దర్జాగా బయట తిరుగుతూ చట్టాలను అపహాస్యం చేస్తున్నారనడానికి ఎమ్మెల్సీ అనంతబాబు, కడప ఎంపి లను ఉదహరించారు. ఎటువంటి నేరం చేయక పోయినా సన్మార్గులు జైలుపాలు అయ్యారని, అవినీతి, ఆర్థిక నేరాలు చేసిన వారు పాలన చేస్తున్నారని అన్నారు. మీ ఆటలు ఎక్కువ రోజులు సాగవని హెచ్చరించారు. ప్రజలంతా జరుగుతున్న పరిమాణాలను గ్రహించాలని కోరారు. రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు.


ఖాదర్‌ఖాన్‌కు స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

21న ప్రత్యేక లోక్ అదాలత్

ప్రజాశక్తి-పీలేరు

ఈ నెల 21న జరిగే లోక్ అదాలత్‌లో కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవాలని పీలేరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.గాయత్రి తెలిపారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణంలో న్యాయమూర్తి తహశీల్దారులు, న్యాయవాదులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా సమయం, డబ్బు వృధా కాకుండా, రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవడానికి వీలు ఉందని అన్నారు. కక్షి దారులకు తగిన అవగాహన కల్పించి కేసులను సులభంగా పరిష్కరించుకోవడానికి వీలు కల్పించాలని తెలియజేశారు. సమావేశంలో ఆరు మండలాల తహశీల్దారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

'బాస్' రాష్ట్ర కార్యదర్శిగా 'పల్లం'

ప్రజాశక్తి-రాయచోటి

భారతీయ అంబేద్కర్ సేన (బాస్) రాష్ట్ర కార్యదర్శిగా పల్లం తాతయ్య ఎంపికైనట్లు బుధవారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ రాయచోటికి చెందిన తను వివిధ ఉద్యమాల్లో పనిచేసిన పలువురు సీనియర్ నాయకులు ఇటీవల భారతీయ అంబేద్కర్ సేన (బాస్)లో చేరానని పేర్కొన్నారు. అంబేద్కర్ మిషన్‌ను ముందుకు నడిపేందుకు భారతీయ అంబేద్కర్ సేన చేపట్టిన సమగ్ర సామాజిక, సాంస్కృతిక విప్లవ పోరాటంలో క్రియాశీలక బాధ్యత అప్పగించాలని కమిటీ నిర్ణయించిందన్నారు. తనకు భారతీయ అంబేద్కర్ సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీలో చోటు కల్పించడంతోపాటు అతన్ని రాష్ట్ర కార్యదర్శిగా నియమించారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి హోదాలో తన ప్రతిభను-సామర్థ్యాన్ని సంపూర్ణంగా అంబేద్కర్ మిషన్ కోసం వినియోగిస్తూ, బాస్ చేపట్టిన సమగ్ర సామాజిక, సాంస్కృతిక విప్లవ పోరాటాన్ని శక్తివంచన లేకుండా ముందుకు వెళ్తానని తెలిపారు. సుండుపల్లి, సంబేపల్లె మండలాలకు చెందిన కె.రామకృష్ణ, సి.రెడ్డెయ్య రాజు, కె.శ్రీనివాసులు, రాయచోటి మండలానికి చెందిన ఎన్.వల్లీబాషా, బాస్ అన్నమయ్య జిల్లా కమిటీలోకి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న బాస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో వీరి సామర్థ్యానికి తగ్గట్టుగా పదవులు, బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు.

భక్తులకు భోజనం వడిస్తున్న పీఠాధిపతి లక్ష్మీపతి

ఘనంగా బండెన్నస్వామి ఆలయ11వ వార్షికోత్సం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలం పరిధిలోని బీరంగి పంచాయతీ, గూగూటికోనలో వెలసిన బండెన్నస్వామి ఆలయం నిర్మించి నేటికీ పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయ 11వ వార్షికోత్సవం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం నిర్మించి పది సంవత్సరాలు కావడంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. పది సంవత్సరాల నుంచి ఒక్కో ఏడాది ఆలయ ఆవరణంలో విగ్రహాలు నిర్మిస్తూ నిర్మిస్తూ ఇప్పటి వరకు 160 విగ్రహాలని నిర్మించామని, ప్రతి సంవత్సరం ఇక్కడికి వచ్చే భక్తాదులు పెరుగుతుండడంతో ఆలయ భద్రతకు మరింత తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గూగూటి కోన అభివృద్ధిలో భక్తుల సహకారం మరువలేనిదన్నారు. భవిష్యత్తులో గూగూటి కోనను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

వ్యవసాయ కోర్సును సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కలికిరి

వ్యవసాయ సర్టిఫికెట్ కోర్సును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ పాండురంగ తెలిపారు. సార్వత్రిక దూర విద్యా కేంద్రా ఆచార్య ఎన్.జి.రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు వారు వ్యవసాయ విద్యా విస్తృతవ్యాప్తికి గుంటూరు లాం ఫారం సార్వత్రిక, దూరవిద్యా కేంద్రం ఆధ్వర్యంలో రైతులు, మహిళలు, యువతకు, వ్యవసాయ విద్యను పొందేలా దూరవిద్య ద్వార వ్యవసాయ సర్టిఫికేట్ కోర్సులను ప్రారంబించినట్లు తెలిపారు. నవంబర్, నుంచి ప్రారంభం కానున్న నాలుగు నెలల ఆన్ లైన్ సర్టిఫికేట్ కోర్సులు నిర్వహిస్తారని చెప్పారు. ఆసక్తి ఉన్న రైతులు రూ.1500 చొప్పున ఫీజు చెల్లించి కోర్సుకు నమోదు చేసుకోవాలని తెలిపారు. నమోదు చేసుకున్న అభ్యర్థులకు ఆన్‌లైన్ సదుపాయం కలిగి ఉండాలని, తమ పేర్లను నవంబర్15లోపు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కోర్సులకు సంబంధించి పూర్తి వివరాలు మా వ్యవసాయ విశ్వవిద్యాలయం వెబ్ సైట్ www.angrau.ac.in ను సందర్శించి తెలుసుకోవాలని కోరారు.

భూకబ్జాలను అరికట్టాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని బీరంగి గ్రామంలో అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు డి.నారాయణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారుల అండదండలతో యదేచ్ఛగా రాత్రికిరాత్రే జెసిబిల ద్వారా చదును చేయించి కబ్జాలు చేసుకుంటున్న వైఖరికి నిరసనగా సిపిఐ, షిరిడి సాయి పెయింటర్స్ యూనియన్, వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. భూకబ్జాలను అరికట్టాలని, అక్రమ నిర్మాణాలు తొలగించాలని,ఆక్రమార్కులకు ఇచ్చిన పొజిషన్ సర్టిఫికెట్స్ రద్దు చేయాలని,అక్రమ భూకబ్జాలకు సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ, పెయింటర్స్ యూనియన్ నాయకులు జి.రఘునాథ్ ఎం.అశ్రఫ్‌అలీ, తంబయ్య శెట్టి, డి.చిన్నరెడ్డప్ప, నారాయణస్వామి, కే.నాగమ ల్లప్పలు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు అన్యాయం

ప్రజాశక్తి-సుండుపల్లి

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న టిడిపి, జనసేన నాయకులు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష పూరితంగా అరెస్టు చేయించారని టిడిపి, జనసేన నాయకులు ఆరోపించారు. బుధవారం చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి టిడిపి, జనసేన నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం సంక్షేమ పథకాలను రాష్ట్ర కేబినెట్ ఆమోదంతో నిర్ణయాలను చంద్రబాబు నిర్ణయాలు తీసుకున్నారని, ఆయన ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంటరీ వాణిజ్యవిభాగం అధికార ప్రతినిధి దామోదర్ నాయుడు, మండల టిడిపి ఉపాధ్యక్షుడు యర్రంరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్బరాము, గురవయ్య, జనసేనపార్టీ సీనియర్ నాయకుడు రామశ్రీనివాస్, జనసేన మాజీ జిల్లా సోషల్ జస్టిస్ మెంబర్ షేక్‌సలీమ్, రగురామరాజు, మున్నా, శ్రీనివాసరాజు, పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో శవన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈనెల 15 నుంచి 25వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15న దీక్ష బంధన అలంకారం, 16న పార్వతీ దేవి అలంకారం, 17న గజలక్ష్మి అలంకారం, 18న కృష్ణమూర్తి అలంకారం, 19న తోట ఉత్సవం మోహిని అలంకారం, 20న ఉదయం బింద సేవ కార్యక్రమం, రాత్రి సరస్వతీ దేవి అలంకారం, 21న మీనాక్షి దేవి అలంకారం, 22న మహిషాసుర మర్దని అలంకారం, 23న అన్నపూర్ణాదేవి అలంకారం, 24న సాయంత్రం సెమీ దర్శనం, గ్రామోత్సవం, రాత్రి రాజరాజేశ్వరీ దేవి అలంకారం, 25న ఉదయం వసంతోత్సవం రాత్రి ఊంజల సేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం శెట్టి యంబలూరు నరసింహారావు, ఉపాధ్యక్షులు మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రటరీ సురేంద్రకుమార్, జాయింట్ సెక్రటరీలు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక వైద్య విధాన పరిషత్ ప్రభుత్వఆస్పత్రి అభివృద్ధికి సహకరించాలని మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య కోరారు. బుధవారం ఆస్పత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రిలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు సమస్యలు తదితరాలపై కమిటీ చర్చించింది. త్వరలో 50 పడకల ప్రభుత్వాసుపత్రి భవనం ప్రారంభమైతే ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. కమిటీ సభ్యులు పూర్తి సహకారం అందించి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలన్నారు .సమావేశంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, కమిటీ సభ్యులు మెడికల్ షాప్ నారాయణరెడ్డి ,రామ్మూర్తి ,వైస్ ఎంపిపి కరీం, డాక్టర్లు విక్రాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ వెంకట్రామయ్య

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం : 'గడికోట'

ప్రజాశక్తి-రామాపురం

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని హసనాపురం గ్రామంలోని చింతలవాండ్లపల్లె, ఊటుకూరువాండ్లపల్లె, కుమ్మరపల్లె, పోలువాండ్లపల్లె, యర్రంగివాండ్లపల్లె హరిజనవాడ, వడ్డెపల్లె, పెడబల్లివాండ్లపల్లె, చీకటివాండ్లపల్లె, వసంత వాండ్లపల్లె, యర్రంగి వాండ్లపల్లె, జింకలకుంట దళితవాడలలో నిర్వమించిన గడపగడపకు మన ప్రనభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు.అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నారని చెప్పారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను ప్రవేశపెట్టడం వల్లనే తమ పిల్లలను ధైర్యంగా చదివించు కోగలుగుతున్నారని చెప్పారు. సీఎం జగన్ ఏర్పాటు చేసిన గ్రామ, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు తమకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని తెలిపారు. వైఎస్ఆర్ ఆసరాతో తమ జీవితాలలో జగనన్న వెలుగులు నింపారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట జనార్దన రెడ్డి, జడ్పిటిసి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధరెడ్డి, పప్పిరెడ్డి పాల్గొన్నారు.

గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

'చదువుతోనే బాలికల అభ్యున్నతి'

పుల్లంపేట : పాఠశాల బాలికలతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-రాయచోటి : ఆడపిల్లలు ఇంటికి వెలుగని తల్లిదండ్రులు భావించి వారి చదువులకు చేయూతనివ్వాలని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తులసీరామ్ పేర్కొన్నారు. బుధ వారం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐ మాట్లాడుతూ బాలికల పట్ల వివక్ష చూపడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలు కూడా ముందంజలో ఉండడానికి అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. అనంతరం ఎస్ఐ షరీఫ్ మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై ఫోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలిక లకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వకృత్వ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థినిలు మౌనిక, అమ్మాజీ, దివ్యశ్రీ లకు జ్ఞాపికలను బహకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు మడితాటి నరసిం హారెడ్డి, మండలంలోని వివిధ సచివాలయాల మహిళా పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** స్థానిక బెసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శ్రీదేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడజన్మ అపురూపమైదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నారు. **వీరబల్లి :** అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్1, యూనిట్2 ప్రోగ్రాం ఆఫీసర్ రఘురామయ్య, శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల అభ్యున్నతికి చదువే మార్గమని భ్రూణహత్యలు, బాల్య వివాహాలు, అడ్డుకోవాలని అన్నారు. బాలికలు శారీరకగా, మాన సికంగా దృఢంగా తయారు కావాలని తెలిపారు. ఒక చెల్లిగా, తల్లిగా, స్నేహితురాలిగా మనకు జీవి తాంతం తోడుంటుందని అన్నారు. చదువులో, ఉద్యోగంలో, ఇంటా బయటా ప్రతిచోటా ఒక ధీరలా, ప్రజ్ఞావనిలా రాణిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో లెక్చరర్ భాస్కర్, చంద్రకళ పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** పపంచ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం ఎపి మోడల్ స్కూల్లో 8, 9,10 ఇంటర్మీడియట్ విద్యార్థులకు బాలికల హక్కులు దిశ చట్టాల గురించి సిఐ వరప్రసాద్ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఎస్ఐ మల్లికార్జున్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు సుధాకర్, నిత్య పూజయ్య , జమ్రుద్ బేగం, నాగయ్య, మహిళా పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థినీలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఆడపిల్లలలో మంచి చదువు, మంచి ఆలోచన, తెలివితేటలు ఉండాలని, సంతులిత ఆహారాన్ని భుజించి ఆరోగ్యంగా ఆత్మస్థైర్యంతో ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శోభారాణి, సుధారాణి, వేదవాణి, పుష్పలత పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని తిప్పాయపల్లె ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.బాలికలు ఉన్నత చదువులు చదివి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఇఒ1 చక్రధర్ రాజు, ఎంఇఒ2 నాగతిరుమలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ, ఎం ఐఎస్ శివ, సిఆర్‌పిలు ఆనంద్, దేవేందర్‌గౌడ్, లక్ష్మీదేవి, ఐఇఆర్‌టి విజయ్‌కుమారి, పాఠశాల ఉపాధ్యాయిని వకులాదేవి పాల్గొన్నారు

ఘనంగా మంత్రి 'పెద్దిరెడ్డి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కలికిరి

మండల కేంద్రంలోని కలికిరి బిడి కాలనీలో రాష్ట్ర విద్యుత్, గనుల, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిడి కాలనీలో వైసిపి నాయకులు హనీఫ్, వార్డ్‌మెంబెర్ వేంపల్లి ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పద్మజ, లోకవర్ధన్, వైసిపి మండల కన్వీనర్ చింతలరమేష్‌రెడ్డి, సహకారబ్యాంక్ అధ్యక్షుడు నల్లారి శ్రీకర్‌రెడ్డి, గుట్టపాలెం సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపిటిసి బోగేష్, జాకీర్, జావీద్ పాల్గొన్నారు. **కలకడ:** మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన కలకడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో మరల మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో కోన సర్పంచ్ జిల్లా రాజగోపాల్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు వెంకటర మణారెడ్డి, ఆర్‌బికె చైర్మన్ హరినాథ్‌రెడ్డి, పార్టీకన్వీ నర్ కమలాకర్‌రెడ్డి, ఉదయ భాస్కర్, బాబురెడ్డిలు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** రాజకీయ రారాజు మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకా వెంకటాచలపతి అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని కోరారు. రాష్ట్ర ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొన్నారని కోనియాడారు. **జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎస్.ఎ.కరీ ముల్లా ఆధ్వర్యంలో..** పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మంత్రి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను కరీముల్లా ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేకుకట్ చేసి అందరికి మంచి పెట్టారు. మంత్రి మరిన్నీ ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.

కలకడ : మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకల్లో ఎంపిపి

శాంతి భద్రతలపై కఠినంగా వ్యవహరిస్తాం :సిఐ

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మొలకలచెరువు పోలీస్ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ములకలచెరవు సిఐ తమ్మిశెట్టి మధు హెచ్చరించారు. బుధ వారం ఆయన పెద్దమండ్యంపోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ కేసుల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరు లతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా సమస్యాత్మక గ్రామా లలో పోలీసుల నిఘాపెంచి అసాంఘిక కార్యక్రమాలు, కోడి పందాలు, జూదాలు, నాటు సారా వండకాలు, మహిళలపై జరిగే అఘాయి త్యాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా నేటి రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక గ్రామాలలో పర్యటించి ప్రజలలో చైతన్యం తెచ్చి నేరాల అదుపుకు కృషి చేస్తామన్నారు. నాలుగు మండలాల్లోని పాత నేరస్తులను ఇప్పటికే బైండోవర్ చేసి భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలలో పాల్గొనరాదని హెచ్చరించినట్లు చెప్పారు. రౌడీ షీటర్లపై నిఘాపెంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మారుమూల గ్రామాలలో స్థానికంగా గల మహిళా పోలీసుల సహకారంతో పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలతో మమేకమై వారితో సత్సంబంధాలు పెంచుకొని అందరి సహకారంతో నేర రహిత సమాజంగా తయారు చేయడానికి కృషి చేస్తా మన్నారు. స్టేషన్ ఆవరణంలో మొక్కల పెంపకం బాగుందని పోలీసులను ప్రశంసించారు. ఆయన వెంట ఎస్ఐ రామంజనేయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సిఐ మధు

మానసిక సమస్యలు కలిగిన వారికి తోడుగా నిలవాలి : జడ్జి

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఉమర్‌ఫరూక్

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మానసిక సమస్యలు కలిగిన వారికి తోడుగా నిలవాలని మండలన్యాయ సేవా సంఘం అధ్యక్షులు, న్యాయమూర్తి ఉమర్‌ఫరూక్ కోరారు. బుధవారం వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రపంచ మానసిక ఆరోగ్య.దినోత్సవాని పునస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మానసికంగా బాధపడుతున్న పిల్లలు, పెద్దలకు ప్రతి ఒక్కరూ అన్ని విధాల తోడ్పాటు నివ్వాలని అన్నారు. మానసిక సమస్యలు కలిగిన పిల్లలకు ఆట వస్తువులతో పాటు ఫిజియోథెరఫీతో మార్పుతీసుకరావచ్చన్నారు. ఇందు కోసం భవితా కేంద్రాలను ఏర్పాటు చేశారని అందులో మానసిక వైకల్యం కలిగిన పిల్లలకు అన్ని సౌకర్యాలతో సేవలందిస్తారన్నారు. సమావేశంలో మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య, డాక్టర్లు విక్రాంత్‌రెడ్డి, సుమలత పాల్గొన్నారు.

జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలకు అవార్డు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లిలోని శ్రీ జ్ఞానాంబికా డిగ్రీ కళాశాల యజమాన్యాన్ని ఎపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ చే నిర్వహించిన రసస్వద కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ (న్యాక్) నిర్వహించిన పరిశీలనలో జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలకు ఎ గ్రేడ్ సాధించింది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ వచ్చిన డిగ్రీ కళాశాలలకు ఎపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ మొమెంటోలు అందించారు. విజయవాడలోని ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ హేమచంద్రారెడ్డి, చేతులమీదుగా శ్రీజ్ఞానాంబికడిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆర్ గురుప్రసాద్, ప్రిన్సిపల్ ఎస్.రమాదేవిలకు ఎక్సలెన్సీ సర్టిఫికెట్‌తో పాటు , మొమెంటో అందుకున్నారు.

విద్యాశాఖ మంత్రిచే అవార్డు అందుకుంటున్న కరస్పాండెంట్ గురు ప్రసాద్

అర్జీలను పరిశీలిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

'జగనన్నకు చెబుదాం'తో సమస్యలకు పరిష్కారం : జెసి

ప్రజాశక్తి-వీరబల్లి

ప్రజల సమస్యలకు మెరుగైన పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్ అన్నారు. బుధవారం మండల కార్యాలయంలో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపిడిఒ మల్లీశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై ఇచ్చే అర్జీలపై అధికారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌లను తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ఎంపిపి రాజేంద్ర నాథ్‌రెడ్డి, ఎంపిడిఒ మల్లీశ్వరి, తహశీల్దార్ మహేశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు వీరనాగిరెడ్డి పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్

పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని గడికోట పంచాయతీ రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇక్రాప్ చేయించుకున్న రైతులు రైతు భరోసా కేంద్రానికి వెళ్లి 12 వ తేదీ లోపు ఇకెవైసి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎఒ రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కలికిరి : అంగన్వాడీ ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ, జడ్‌పిటిసిలు

పేదల పక్షపాతి సిఎం జగన్

ప్రజాశక్తి-కలికిరి

పేద ప్రజల ఆరోగ్య పక్షపాతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని మండల జడ్‌పిటిసి, జిల్లా వైద్య, విద్య స్టాండింగ్ కమిటీ సభ్యులు కాకర్ల పద్మజాలోకవర్ధన్ అన్నారు. గుండ్లురు సచివాలయంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జడ్‌పిటిసి పద్మజ, కలికిరి ఎంపిడిఒ గంగయ్యతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సైపుల్లా, గంగయ్య, మెడికుర్తి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ చిన్నారెడ్డెప్ప, డాక్టర్ కావ్య, ప్రత్యేక వైద్యులు పాల్గొన్నారు. **కలకడ:** గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని గంగాపురం, దొడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని కత్తివారిపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ సేవలను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి, వైద్యాధికారులు కిషోర్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జునరావు, జవహర్, మోహన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. **గాలివీడు :** ప్రతి కుటుంబంలో వ్యాధిగ్రస్తులు ఉండకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని, ఇంటివద్దకే వైద్యాన్ని తీసుకవచ్చారని ఎంపిపి జల్లా ప్రభతమ్మ పేర్కొన్నారు.పేద ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ ఉమాపతిరెడ్డి, ఎంపిడిఒ శేఖర్‌నాయక్, ఆశ కార్యకర్తలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

దారి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-సుండుపల్లి

దళితులకు వెళ్ళే దారిని కబ్జా చేసి రాత్రికి రాత్రి గోడ కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండి ఈశ్వర్ పేర్కొన్నారు. మండలంలో రాయవరం మిట్టమీద పల్లె దళితుల నివసిస్తున్న రోడ్డుకు అడ్డంగా ప్రహరీ నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు అండతో ప్రహరీ గోడను నిర్మించారని ఆరోపించారు. ఆ స్థలంలో రెవెన్యూ అధికారులు పిచ్చమ్మ, రెడ్డమ్మ, నాగమణి, రమణమ్మలకు ఇంటి పట్టాలు కూడా మంజూరు చేశారని తెలిపారు. మిట్టమీద పల్లె దళితులకు న్యాయం జరిగేలా చూడాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని ఎన్ఒపల్లి పంచాయతీ కలిచెర్ల గ్రామంలోని వడ్డిపల్లి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందారు. పోలీసులు కథనం మేరకు వివరాలు.. పెద్దమండ్యంకు చెందిన చిన్నరమణయ్య భార్య రామంజులమ్మ, మదనపల్లెలో ఆవులు పాలు అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని చెప్పారు. బ్యాంక్‌లో మహిళా సభ్యులకు రుణాలు ఇస్తారని చెప్పడంతో తన భర్తతో కలిసి ద్విచక్రవాహనంలో పెద్దమండ్యంకు వెళుతుండగా వడ్డిపల్లి వద్ద మదనపల్లె నుంచి గాలివీడుకు వెళుతున్న ఆర్‌టిసి బస్సు ప్రమాదవశాత్తు రామంజులమ్మ తలపై వెళ్లడంతో ఆమె అక్కడడే మృతి చెందారని తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై ఎస్ఐ రామంజనేయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి..

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మృతి చెందిన కిరణ్ (ఫైల్ ఫొటో)

వినాయకచవితి ఉత్సవాల్లో పాల్గొని ప్రమాదానికి గురైన కిరణ్ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. గత నెల 22వ తేదీన రాజంపేట పట్టణంలో గణేష్ నిమజ్జన ఊరేగిం పులో మన్నూరుకు చెందిన కిరణ్ అలియాస్ మరాఠీ(30) ఆనందోత్సాహాలతో పాతబస్టాండ్ కూడలిలో అత్యుత్సాహంతో ట్రాక్టర్ బంపర్‌పై నుంచి ఫల్టీ వేయడంతో అదుపుతప్పి సరిగ్గా తలభాగం నేలను తాక డంతో స్పృహ తప్పి పడిపోయాడు. తలకు బల మైన గాయం కావడంతో కోమాలోకి వెళ్లి గత 20 రోజులుగా చికిత్స పొందుతూ చివరికి తన నివాసంలో మృతి చెందాడు. యువత అత్యుత్సాహానికి పోయి ప్రాణాలను పోగొట్టుకోవదని పోలీసులు సూచిస్తున్నారు.